నిజం వ్రాయడం మా ధర్మం

# వేద

విద్య, వైద్యం

విద్య | వైద్యం

TMEDIA 11వ వార్షికోత్సవం 2016 - 2026 ధన్యవాదాలు!

T MEDIA | TELUGU DIGITAL | డిజిటల్ తెలుగు దినపత్రిక

మంగళవారం | 12 ఆగస్టు 2026 | సంపుటి : 11 | సంచిక : 318 | www.tmedia.net.in | పేజీలు : 4 | ధర : ₹5.00



## NEET PG 2026
## సిటీ ఇంటిమేషన్ స్లిప్‌లు వచ్చేశాయ్..

NEET PG 2026 పరీక్షకు హాజరుకానున్న అభ్యర్థులకు కీలక అప్‌డేట్. నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (NBEMS) ఎగ్జామ్ సిటీ ఇంటిమేషన్ స్లిప్‌ను విడుదల చేసింది. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష నగర వివరాలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

NEET PG 2026 పరీక్షను ఆగస్టు 30, 2026న దేశవ్యాప్తంగా వివిధ పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నట్లు NBEMS ఇప్పటికే ప్రకటించింది.




## ఎన్‌టీపీసీలో 147 ఖాళీలు

ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన పునరుత్పాదక ఇంధన రంగంలో అనుభవజ్ఞులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. ఎన్‌జీఈఎల్, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ. దీనిలో 147 ఇంజినీర్, ఎగ్జిక్యూటివ్ ఖాళీలను భర్తీ చేయనున్నారు. వీటికి ఆన్‌లైన్‌లో ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 7 లోగా దరఖాస్తు చేసుకోవాలి.

### ఖాళీలు

ఇంజినీర్ 128, ఎగ్జిక్యూటివ్ 19 ఖాళీలు ఉన్నాయి. వీటిని సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, హ్యూమన్ రిసోర్సెస్, ఫైనాన్స్, సీఎస్ఆర్ తదితర విభాగాల్లో భర్తీ చేస్తారు.

### అర్హతలు

సంబంధిత విభాగానికి చెందిన విద్యార్హతతో పాటు 1 నుంచి 3 ఏండ్ల పని అనుభవం ఉండాలి. వయసు 35 ఏండ్లకు మించరాదు.

### చివరితేది

దరఖాస్తులు ఆగస్టు 18 నుంచి ప్రారంభమవుతాయి. సెప్టెంబర్ 7 చివరితేది. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్ https://ngel.in/careerలో చూడవచ్చు.

## ఒక్క ఏడాదిలోనే మూతపడిన
## 10 వేల ప్రభుత్వ బడులు..




దేశంలో ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తుపై మరోసారి ఆందోళన కలిగించే లెక్కలు బయటకొచ్చాయి. ఒక్క ఏడాదిలోనే దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలలు దాదాపు 10 వేల మేర తగ్గాయి.

2024-25లో దేశంలో 8,89,806 ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలలు ఉండగా.. 2025-26లో ఆ సంఖ్య 8,79,940కి పడిపోయింది. అంటే ఒక్క ఏడాదిలోనే 9,866 పాఠశాలలు తగ్గాయి. ఈ తగ్గుదలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కూడా ముందువరుసలో ఉన్నాయి.

అయితే ఇక్కడే ఒక కీలకమైన విషయం ఉంది. ఈ 9,866 పాఠశాలలన్నీ విద్యార్థులు లేక మూసివేశామని కేంద్ర ప్రభుత్వం చెప్పలేదు. పాఠశాలలను ప్రారంభించడం, మూసివేయడం, విలీనం చేయడం, రేషనలైజేషన్ చేయడం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోనే ఉంటాయని కేంద్రం స్పష్టం చేసింది. కాబట్టి ఈ సంఖ్యను మూసివేసిన ప్రభుత్వ బడులుగా కాకుండా ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలల తగ్గుదలగా చూడాలి.

### స్కూల్ లెక్కలు..

అయితే సంఖ్య మాత్రం చిన్నది కాదు. దేశంలో 2024-25లో అన్ని స్థాయిలను కలిపి 14.71 లక్షల పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 10.13 లక్షలు ప్రభుత్వ పాఠశాలలు. ఈ పాఠశాలల్లో మొత్తం 24.69 కోట్ల మంది విద్యార్థులు, 1.01 కోట్ల మంది ఉపాధ్యాయులు ఉన్నారు.

తాజా 2025-26 UDISE+ లెక్కల్లో మొత్తం పాఠశాలలు 14.66 లక్షలకు, ప్రభుత్వ పాఠశాలలు 10.05 లక్షలకు చేరాయి. అంటే అన్ని స్థాయిలను కలిపి చూసినా ప్రభుత్వ పాఠశాలల నెట్‌వర్క్ తగ్గుతూ వస్తోంది.

పాఠశాలల సంఖ్య (అన్ని స్థాయిలు)

| సంవత్సరం | మొత్తం పాఠశాలలు | ప్రభుత్వ పాఠశాలలు |
|---|---|---|
| 2024-25 | 14.71 లక్షలు | 10.13 లక్షలు |
| 2025-26 | 14.66 లక్షలు | 10.05 లక్షలు |

వార్తలు మీ మొబైల్‌లో..
tmedia.net.in

ప్రెస్ నోట్లు • వ్యాపార ప్రకటనలు
ఇప్పుడు చెల్లింపుతో మాత్రమే
T MEDIA
సేవలకు ఇకపై ఉచితం లేదు

ఫాలో అవ్వండి
/ TMEDIA NEWS

ప్రజల గొంతుక
నిజం కోసం.. సమాజం కోసం..